జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం | 28 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6



## కరీంనగర్ కలెక్టర్ కు యూనిసెఫ్ ప్రశంస



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి,**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ కు యూనిసెఫ్ ప్రశంసిస్తూ, లేఖను శుక్రవారం యూనిసెఫ్ రాష్ట్ర వాష్ స్పెషలిస్ట్ వెంకటేష్ అంద జేశారు.జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలకు నాంది పలుకుతున్న జిల్లా కలెక్టర్, ప్రత్యేకంగా " పారి శుద్ధ్య కార్మికుల రక్షణ, భద్రతా, గౌరవం" పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వారికి వివిధ రకాల బీమా సౌకర్యం 100% కల్పించుట, ఎక్కడా లేని విధంగా ఆరోగ్య పరీక్ష కార్డుల పంపిణీ నిరంతరం వైద్య పరీక్షలు జరిపించుట, రక్షణ కవచాలు అందజేసి , పని సమయంలో మిగతా 2 లో...



# పోలీస్ కాదు... హీరో పోలీస్..

**ఈ సీఐకి సెల్యూట్ చేయాల్సిందే**

**రియల్ హీరో సృజన్ రెడ్డి**

సైన్యం దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూంటేనే దేశంలో ప్రజలు ప్రశాంతంగా ఉంటారు.అయితే సైన్యం విధులు బయట శత్రువులపై పోరాటం. మరి అంతర్గత శత్రువులపై పోరాటం చేసి ప్రజలకు శాంతి భద్రతలు ఎవరు కల్పిస్తారు సరిహద్దుల్లో సైన్యం ఎంతటి సాహసోపేతంగా పని చేస్తుందో అంతర్గత భద్రతను కాపాడే విషయంలో పోలీసులూ అదే విధంగా పని చేస్తారు. ఇలాంటి ఒక హీరో పోలీసు అధికారి గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

◆ కరీంనగర్ క్రైమ్, ప్రజాజ్యోతి

2 లో..

## ఆర్థిక సంస్కరణల మేధావి మన్మోహన్ సింగ్

మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటు.

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:**

ఆర్థిక సంస్కరణ.ల మేధావి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రం లోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మన్మోహన్ సింగ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, మౌనం పాటించి, నివాళులు అర్పించారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధా నిగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. భారత దేశ ఆర్థిక సంస్కరణల దిక్సూచి మన్మోహన్ సింగ్, ఆయన మృతి దేశానికి తీరని లోటు.. ఆర్థిక మాంద్యం నుండి భారత దేశాన్ని కాపాడేందుకు ఆర్థిక సంస్కరణలు చేప ట్టారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడి లో మిగతా 2 లో...

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**సుల్తానాబాద్, డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి)**

భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారని పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ గారు అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు గారు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ గారిని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో మిగతా 2 లో...

## దివ్యాంగుల జాబ్ మేళాకు అనూహ్య స్పందన

**348 మంది హాజరు కాగా 102 మంది ఎంపిక**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి)**



మహిళలు,పిల్లలు,వికలాంగులు వయో వృద్ధుల శాఖ, యూత్ ఫర్ జాబ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగరం లోని అంబేద్కర్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన దివ్యాంగుల జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. 17 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ మేళాలో పాల్గొనగా 348 మంది దివ్యాంగులు ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 165 మంది దివ్యాంగులు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు. 102 మందిని వివిధ కంపెనీలలో పలు మిగతా 2 లో...

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు



(మొదటి పేజీ తరువాయి...)

ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని విజయరమణ రావు గారు పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ గారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పన్నాల రాములు సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్ , చిలుక సతీష్, కల్లేపల్లి జానీ నరసింహ రెడ్డి, సంతోష్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జాబ్ మేళాకు అనూహ్య స్పందన



(మొదటి పేజీ తరువాయి...)

ఉద్యోగాలకు ఎంపిక చేశారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాబ్ మేళాను సందర్శించారు. మేళాకు హాజరైన కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి ఉద్యోగాల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంపిక విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, యూత్ ఫర్ జాబ్స్ కోఆర్డినేటర్స్ మధుసూదన్ షాహిద్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు, వారధి మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు, సిడిపిఓలు కస్తూరి, సుగుణ, శ్రీమతి, ఎఫ్ఆర్వో రఫీ పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టర్ కు యూనిసెఫ్ ప్రశంస



(మొదటి పేజీ తరువాయి...)

తప్పక వాడుకునేలా చేయుట, పారిశుద్ధ్య కార్మికులను గౌరవిస్తూ, సన్మానిస్తూ, ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సౌకర్యాల కల్పన, (కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు, దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స) తదితర అనేక కార్యక్రమాల పట్ల శ్రద్ధ కనబరుచుచున్న జిల్లా కలెక్టర్ కు యూనిసెఫ్ మూడు రాష్ట్రాల చీఫ్ "జిలాలెమ్. బి.టఫస్సీ" సంతకముతో కూడిన ప్రశంసలేఖను శుక్రవారం జిల్లా కలెక్టర్ ను కలిసి అందజేయడం జరిగింది. ఇదే సహకారం తర్వాత కాలంలో కూడా తప్పక ఉండాలని జిల్లా కలెక్టర్ యూనిసెఫ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ,యూనిసెఫ్ ాష్ట్ర కన్సల్టెంట్ ఫణీంద్ర కుమార్ ,జిల్లా సమన్వయకర్త కిషన్ స్వామి, స్వచ్ఛభారత్ జిల్లా సమన్వయకర్తలు రమేష్, వేణు ప్రసాద్, క్లస్టర్ ఫెసిలిటేటర్లు కళ్యాణి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కాదు.. హీరో పోలీస్

**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి**

**సైన్యం దేశ సరిహద్దుల్లో కాపలా కాస్తూంటేనే దేశంలో ప్రజలు ప్రశాంతంగా ఉంటారు.అయితే సైన్యం విధులు బయట శత్రువులపై పోరాటం. మరి అంతర్గత శత్రువులపై పోరాటం చేసి ప్రజలకు శాంతి భద్రతలు ఎవరు కల్పిస్తారు సరిహద్దుల్లో సైన్యం ఎంతటి సాహసోపేతంగా పని చేస్తుందో అంతరత భద్రతను కాపాడే విషయంలో పోలీసులూ అదే విధంగా పని చేస్తారు.ఇలాంటి ఒక హీరో పోలీసు అధికారి గురించి ఇప్పుడు తెలుసుకుందాం...**

కొరిపల్లి సృజన్ రెడ్డి ఆయన స్వస్థలం నిర్మల్ పట్టణం వెంకటాపూర్ గ్రామం 2007 బ్యాచ్ లో ఎస్సైగా నియమింపబడ్డారు,ఆ తర్వాత 2017లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పై జమ్మికుంట సిఐ గా బాధ్యతలు చేపట్టారు,జమ్మికుంట,టాస్క్ ఫోర్స్, ఎస్బి సిఐ లుగా విధులు నిర్వర్తించి ఉన్నత అధికారుల వద్ద మంచి గుర్తింపు తెచ్చుకున్నారు,ఈ నెల 25న కరీంనగర్ టూ టౌన్ సిఐ గా బాధ్యతలు స్వీకరించారు,ఈయన జమ్మికుంట లో సిఐ గా పని చేసిన సమయంలో ఆయన చేసిన సాహసం అంత ఇంత కాదు. 2019 మే 28న కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో భద్రయ్య అనే వ్యక్తి చేద బావిలో పూడిక తీస్తుండగా ఆక్సిజన్ అందక ఒల్లాల మల్లయ్య, మారపల్లి రవీందర్ అపస్మారక స్థితికి చేరుకోగా సమాచారం అందుకున్న సీఐ సృజన్ రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని బావిలో ఆక్సిజన్ అందలేని పరిస్థితి ఉన్న కాని తను ప్రాణాలకు తెగించి బావిలోకి దిగి ఇద్దరిని కాపాడి సాహస పోలీస్ అనిపించుకున్నారు,సృజన్ రెడ్డి చేసిన సాహసానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆయనను ఉత్తమ జీవన రక్షా పతకానికి ఎంపిక చేసింది,ఆపత్కాలంలో ప్రాణాలకు తెగించి ఇతరులను కాపాడే వారిక గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇచ్చే జీవన్ రక్షా 2020 అవార్డులకి కేంద్రం తెలంగాణకు చెందిన సర్కిల్ ఇన్ స్పెక్టర్ సృజన్ రెడ్డిని ఎంపిక చేసి పతకం అందించారు,

### 2020 సం.లో సీఐ సృజన్ రెడ్డిని అభినందించిన డీజీపీ

ఉత్తమ జీవన రక్షా పతకానికి ఎంపిక కావడంతో సృజన్‌రెడ్డిని డీజీపీ మహేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు,అలాగే సేవల విభాగంలో అత్యుత్తమ సేవలందిస్తున్న పోలీస్ స్టేషన్ల మధ్య స్నేహపూర్వక పోటీతత్వాన్ని కల్పించేందుకు దేశవ్యాప్తంగా పది అత్యుత్తమ పోలీస్ స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఎంపిక చేస్తుంది.అందులో భాగంగా 2020 సంవత్సరానికి గాను ఉత్తమ పోలీస్ స్టేషన్లలో కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను కేంద్ర ప్రభుత్వం ఎంపికచేసింది.2020కి సంబంధించి దేశంలోని టాప్ 10 పోలీస్ స్టేషన్లలో 10వ స్థానంలో జమ్మికుంట పోలీస్ స్టేషన్ నిలిచింది,జమ్మికుంట పీఎస్ సీఐ సృజన్ రెడ్డిని డీజీపీ మహేందర్ రెడ్డి అభినందించారు.అప్పుడు డీజీపీ కార్యాలయంలో సృజన్‌రెడ్డిని శాలువాతో సత్కరించి నగదు బహుమతిని అందజేశారు.ప్రాణాలు పణంగా పెట్టి ఇద్దరు ప్రాణాలు కాపాడిన సృజన్ రెడ్డికి ప్రజలు ప్రశంసలు కురిపించారు.

## ఆర్థిక సంస్కరణల మేధావి మన్మోహన్ సింగ్

(మొదటి పేజీ తరువాయి...)

పెట్టడం తో పాటు, ఆర్థికాభివృద్ధికి కృషి చేశారు. ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పారదర్శక పాలన సాగించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి, గ్రామీణ నిరుపేదలకు పని కల్పించి, వారి ఉపాధికి భరోసా కల్పించారు. అవినీతి పాలన అంతం చేసేందుకు, పాలనలో పారదర్శకత కోసం సమాచార హక్కు చట్టాన్ని అమలు చేసి, సామాన్యుల చేతికి సమాచార హక్కును చేరువ చేసి, అధికారుల్లో జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి మన్మోహన్ సింగ్ పాలన కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచారు. నిరుపేదల ఆకలి తీర్చి, ఆహార భద్రత కల్పించేందుకు ఆహార భద్రత చట్టం అమలు చేశారు.మన్మోహన్ సింగ్ మృతితో దేశం గొప్ప ఆర్థిక వెత్తను కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ బండ శంకర్ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి రాజేందర్ ,మనసుర్, దుర్గయ్య పొలాస నందయ్య, నిశాంత్ రెడ్డి, గాజుల రాజేందర్ గంగాధర్ చాంద్ పాషా మహేష్ రాధా కిషన్ స్వామి రెడ్డి గుండా మధు తదితరు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలల్లో ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు.

**ఇట్టి ఉత్తర్వులు వెంటనే రద్దు పరుచాలి.**

**టీపీటీఎఫ్ డిమాండ్...**





**జగిత్యాల అర్బన్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:**

గడిచిన 17 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వారి డిమాండ్ల సాధన కొరకు చేస్తున్న సమ్మెను విరమింపజేయడానికి, చర్చలు జరిపి పరిష్కరించాల్సిందిపోయి, ప్రభుత్వ ఉపాధ్యాయులతో సర్దుబాటు పేరుతో ఉద్యమాన్ని నీరుగార్చాలని చేసే ప్రయత్నం సరికాదని జిల్లా అధ్యక్ష–ప్రధాన కార్యదర్శులు కొక్కుల రాంచంద్రం,ఎడ్ల గోవర్ధన్ లు అన్నారు.ఈ నిర్ణయాన్ని టీపీటీఎఫ్ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని, వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ జగిత్యాల జిల్లాశాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని జిల్లా అధ్యక్ష – ప్రధాన కార్యదర్శులు కొక్కుల రాంచంద్రం, ఎడ్ల గోవర్ధన్ లు అన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా - మాల్యాల రాకేష్

**జగిత్యాల టౌన్ డిసెంబర్ 27 ప్రజా జ్యోతి:**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43వ రాష్ట్ర మహాసభలు 23,24,25 తేదీలలో సిద్దిపేట లో నిర్వహించుకోవడం జరిగింది.ఈ యొక్క రాష్ట్ర మహాసభలలో అనేక రకాల విద్యారంగ మరియు సామాజిక సమస్యల పైన అనేక తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం 2024–25 కి సంబంధించిన ఏబీవీపీ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి గారు ప్రకటించడం జరిగింది. ఈ యొక్క నూతన కార్యవర్గం లో జగిత్యాల జిల్లా మల్యాల కి చెందిన మల్యాల రాకేష్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా ఏన్నికవడం జరిగింది,గతంలో రాకేష్ సోషల్ మీడియా ఇంచార్జ్ గా, SRR జోనల్ ఇంచార్జ్ గా, కరినగర్ నగర కార్యదర్శి గా,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా, కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబెర్ గా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాధ్యతలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాల్యాల రాకేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి రాష్ట్ర శాఖలో స్థానం కల్పించి రెండవ సారి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా ఎన్నుకున్న రాష్ట్ర శాఖకు ధన్యవాదాలు తెలియజేసారు.అలాగే అనునిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని అన్నారు రాకేష్ ఎన్నిక పట్ల కరీంనగర్ విభాగ్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## కౌన్సిలర్ జగదీష్ తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, డిసెంబర్ 27 ప్రజాజ్యోతి:**

జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ బోడ్ల జగదీష్ నాన్న హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్ లో ఉండగా శుక్రవారం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట నాయకులు సుమన్ రావు ఉన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తే గ్రామపంచాయతీలకు తాళం వేస్తాం..

★ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాజీసర్పంచులు...

★ అప్పులు చేసి గ్రామాల్లో తిరగలేకపోతున్నామని ఆవేదన...

★ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలి...

★ పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్



*చిగురుమామిడి డిసెంబర్ 27:(ప్రజాజ్యోతి)*

:గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లులను విడుదల చేయకుండా మరిన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే తాము నిర్మించిన గ్రామ పంచాయతీలకు తాళాలు వేస్తామని తాజామాజీసర్పంచులు శుక్రవారంస్పష్టంచేశారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మాజీసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జక్కుల రవీందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీసర్పంచ్ ల ఫోరం ఆదేశాల మేరకు తమ సమస్యలను రాసి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ముందు మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి,వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.గ్రామాలలో పలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇవ్వక,అప్పుల ఇచ్చిన వారికి వడ్డీలు కట్టలేక తీవ్ర వేధింపులకు రవుతున్నామని,సర్పంచుల కుటుంబాలు చిన్న బిన్నమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం.సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని,పెండింగ్ బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని మాజీసర్పంచులు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.గ్రామాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న నినాదంతో తమ గ్రామాలను అప్పులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తే అధికారం రాకముందు మరో మాట గద్దెనెక్కాక మరొక మాట మాట్లాడి కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచులను అవమాన పరుస్తుందని వారు ధ్వజమెత్తారు. తమకు పెండింగ్ బిల్లులు చెల్లించకుండారాబోయే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని చూస్తే అడుగడుగునా అడ్డుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మాజీమండల అధ్యక్షుడు జక్కుల రవీందర్,సన్నీల్ల వెంకటేష్,గోలి బాపు రెడ్డి,నాగెల్లి వకుళా లక్ష్మారెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్,ముప్పిడినర సింహారెడ్డి,చెప్యాల మమత శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# గర్రెపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

*సుల్తానాబాద్ డిసెంబర్27(ప్రజా జ్యోతి)*

సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును డీసీఎంఎస్ మాజీడైరెక్టర్ కల్లెపల్లి జానీ,బీసీయువజనసంఘంరాష్ట్రకన్వీనర్ తంగళ్లపల్లిరాజ్ కుమార్,సింగిల్ విండో డైరెక్టర్ మాదాసు వెంకన్నతదితరులు కోరారు.ఈమేరకు శుక్రవారం ఎలిగేడు మండలం శివపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఏడాది క్రితం తొమ్మిది గ్రామపంచాయతీలకు కూడలిగా ఉన్న గర్రెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్షను విజయరమణారావు సందర్శించి సంఘీభావం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గర్రెపల్లిని మండలకేంద్రంగాఏర్పాటుచేస్తానని ఇచ్చినహామీని అమలు చేయాలని కోరారు. తొమ్మిది గ్రామపంచాయతీల ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.



ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని గర్రెపల్లిని మండలంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# వాసవి క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా అయితు రమేష్

ప్రకటించిన జిల్లా నాయకులు



*జమ్మికుంట, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:*

జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా నాయకులు ప్రకటించారు. వాసవి క్లబ్ నూతన అధ్యక్షుడిగా అయితు రమేష్‌ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా గుడివాడ సతీష్ కోశాధికారిగా రేణికుంట్ల రాజును ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ పాత కమిటీ డిసెంబర్ 31 న ముగుస్తుందని నూతన కమిటీ జనవరి 1 నుండి బాధ్యతలు స్వీకరిస్తారని వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ క్లబ్ బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించారు.

**క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తాం...**

వాసవి క్లబ్ అభివృద్ధి కొరకు క్లబ్ సభ్యుల సహకారంతో ముందుకు కొనసాగుతామని ఈ అవకాశాన్ని కల్పించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. తమ పై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన వాసవి క్లబ్ సభ్యులకు జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నూతన ఎన్నికైన అధ్యక్షుడు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ సతీష్, కోశాధికారి రేణికుంట్ల రాజు తెలిపారు. రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ తరపున విస్తృత సేవలు అందిస్తామని మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఆకినపల్లి శ్రీనివాస్ వ్యాంసాని రమేష్ గందె ప్రవీణ్ గంప సురేందర్ గంగాధర్ మంచాల రాంబాబు రావికంటి నీలకంఠం తదితరులు ఉన్నారు.


# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు 4రోజులు బంద్

*జమ్మికుంట, డిసెంబరు27,ప్రజాజ్యోతి:*

తెలంగాణ గ్రామీణ బ్యాంకు లావాదేవీలు నాలుగు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా నిలిపివేస్తున్నట్లు బ్యాంక్ అధికారులు ప్రకటనలో తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖలను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో విలీనం చేస్తూ సాఫ్ట్వేర్ అభివృద్ధి చేస్తున్న కారణంగా డిసెంబర్28 నుండి 31వరకు ఆన్లైన్, ఏటీఎం మొబైల్ బ్యాంకింగ్ యూపీఐ సేవలు అంతరాయం కలుగుతాయని తెలిపారు. మళ్ళీ 2025జనవరి 1నుండి బ్యాంకు లావాదేవీలు యధావిధిగా అందుబాటులో ఉండనున్నాయి.బ్యాంకు ఖాతాదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.




# చదరంగం క్రీడాకారున్ని సన్మానించిన.. ఎమ్మెల్యే విజయ రమణారావు



*సుల్తానాబాద్ డిసెంబర్27(ప్రజా జ్యోతి)*

సీఎం కప్పులో రాష్ట్రస్థాయి చదరంగం పోటీలో ఎంపికైన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ ను పెద్ద పెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శుక్రవారం శివ పల్లి లోని ఆయన నివాసంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెనుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌడ్ ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కే శెట్టి రాఘవేంద్ర చదరంగం క్రీడాకారులు కేశెట్టి రిషిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత మాన్మోహన్ సింగ్ కు వాకర్స్ నివాళి



*సుల్తానాబాద్ డిసెంబర్27(ప్రజా జ్యోతి)*

దేశ మాజీ ప్రధాని ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అసోసియేషన్ సభ్యుడు ఐల రమేష్ మాట్లాడుతూ దేశం అదోపతి లో ఉన్న సమయంలో ఆర్థిక శాఖ మాతులుగా పనిచేసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన మేదా సంపత్తితో దేశ ఆర్థిక పురోభివృద్ధికి పాటుపడి దేశాన్ని అగ్రస్థానంలో నిలిచారని కొని ఆడారు ఆయన మరణం దేశానికి తెలియని లోటని సుల్తానాబాద్ వాకర్ అసోసియేషన్ తరపున రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బైరగొని రవీందర్ గౌడ్ కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ సభ్యులు కందుకూరి ప్రకాష్ రావు, పెగడ పరశురామ్, అమిరి శెట్టి రాజలింగం, కొమురవెల్లి భాస్కర్, కొమరవెల్లి శ్రీనివాస్, పల్ల శ్రీనివాస్, వల్లాల రాజు, కొలిపాక రవీందర్, చొప్పరి సుమన్, కామని శ్రీకాంత్, ఉల్లెంగుల శ్రీనివాస్ ముస్తఫా, సిద్ధ తిరుపతి, కందునూరి కుమార్, మల్లేశం, ఎల్లయ్య, ప్రభాకర్ తదితరులున్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం



*సుల్తానాబాద్ డిసెంబర్27(ప్రజా జ్యోతి)*

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శుక్రవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ట పరచడంలో మన్మోహన్ సింగ్ కృషి ఎనలేనిదని,పదేళ్లపాటు ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్. ఏజీపీ దూడం ఆంజనేయులు. న్యాయవాదులు పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి. బోయిని భూమయ్య, ఆవుల శివ కృష్ణ, సంతోష్ , రవికిరణ్, పృథ్వీ పాల్గొన్నారు.

## డాక్టర్ మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు




**చొప్పదండి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ):**

ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మాజీ ప్రధాని పద్మ విభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మాట్లాడుతూ ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా యావత్ భారతదేశానికి తీరని లోటని, ఇటువంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా దురదృష్టకరమన్నారు. కార్యక్రమం లో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, మార్కెట్ డైరెక్టర్ లు జక్కుల అనిల్, పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తి పాక నరేష్ నాయకులు గుర్రం రమేష్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, జాడి రాజు, మేడి శంబయ్య, పెద్ది శ్రీనివాస్, నల్లాల అఖిల్, యామ తిరుపతి, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్, రజాక్, గంగాధర్, పల్లపు కుమార్, గంగారాం, సోమిడి శ్రీనివాస్, విద్యాసాగర్, గొల్లె సంపత్, బొడిగె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దారుల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



**చొప్పదండి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ):**

చొప్పదండి జామా మస్జీద్ లో దారుల్ ఖైర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. సొసైటీ చైర్మన్ డా ఖుద్దుస్, ముస్లిం మైనారిటీ మండల పట్టణ అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ జహిరొద్దీన్, జామా మస్జీద్ అధ్యక్షులు అభిద్ అలీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. కుల మతాలకు అతీతంగా నిరుపేద మహిళలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జె సి ఎం చర్చ్ ఫాస్టర్ హనోక్, శివాలయం పంతులు జనగామ సత్యనారాయణ, బోడిగే వెంకన్న, దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు హాఫిజ్ రిజ్వాన్ , నజీబ్ అహ్మద్, అహ్మద్ ఆల్ జైది, జమాల్, అజీమ్ ఖాన్ గౌసోద్దీన్, మున్సిపల్ కో ఆప్షన్ సమీనా సుల్తానా ఖాజా అలీ, మస్జీద్ ఇమామ్ సాజిద్ అలీ, షాబీర్, అసిఫ్, యాసీన్ ఖాన్, తిరుపతి రెడ్డి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి,**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల యావత్ జాతి దు:ఖ సాగరంలో మునిగి పోయిందని అన్నారు, 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు.మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆహార భద్రతా చట్టం, సమాచార హక్కు చట్టం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో అద్భుతమైన చట్టాలను తీసుకువచ్చారని గుర్తు చేశారు, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# వైభవంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

### 108 కలశాలతో అయ్యప్పకు ప్రత్యేక అభిషేక పూజలు

### అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన వేంకటేశ్వర – మణికంఠ ఆలయం

**చొప్పదండి, డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి ):**



చొప్పదండి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర–మణికంఠ ఆలయ 10వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భాష్యం శ్రీనివాస్ గురుస్వామి, ఆలయ ప్రదాన అర్చకుడు పోలోజు చరణాచార్యుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి అయ్యప్ప మహాపడి పూజ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలకు ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భాష్యం శ్రీనివాస్ స్వామి అయ్యప్ప మాలధారణ ప్రత్యేకత, అయ్యప్ప జీవిత చరిత్రను వివరించి ఈ సందర్భంగా ఆయన పాడిన అభిషేకం పాటలతో పాటు అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.108 కళశాలతో అయ్యప్ప స్వాములందరూ ఆ హరిహార పుత్రుడికి జలాభిషేకం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పదునెట్టాంబడిపై 18 కలశాలకు వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు చేసి, మహాపడి ముట్టించారు. నూతనంగా ఏర్పాటు చేసిన అన్నదాన ట్రస్టు సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప దీక్షాపరులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ పూజల్లో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి – సాంబయ్య కౌన్సిలర్లు చేపూరి హేమ – సత్యనారాయణ, నలుమాచు జ్యోతి–రామకృష, ఆలయ గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, సభ్యులు ఎన్నం మునిందర్, దండె సత్యానందం, బొడిగె వెంకన్న, ఎలిగేటి రాములు, మునిగాల సుధాకర్, పోరండ్ల బాస్కర్ గురుస్వాములు కత్తి రమేష్, సింహాచలం హరికృష్ణ, దండె రవీందర్, బండారి వీరమల్లు, ఐట్ల మల్లేశం, పొన్నం రాజేశ్, మరిమడ్ల రాజు, బత్తిని ప్రశాంత్ భజన మండలి సభ్యులు దండె లింగన్న, దూస రాము, కటుకం మహేష్, చీకట్ల లచ్చయ్య, బ్రహ్మణపెల్లి నాగరాజు, పుసాల భూమేష్, సతీష్, పిల్లి సాయి, పిట్టల సురేష్, సత్యం, మల్లేశం, తాటిపెల్లి అభి, వడ్లకొండ శ్రీనివాస్, ఇప్పనపెల్లి రాజేశం తదితరులు ఉన్నారు.

## బిజెపిని మరింత బలోపేతం చేసే దిశగా నూతన పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటు

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ఎన్నికల అధికారి కళ్లెం వాసుదేవ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 27, (ప్రజాజ్యోతి )**

భారతీయ జనతా పార్టీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం జరుగుతుందని, పోలింగ్ బూత్ పటిష్టత కోసం మరింత దృష్టిసారిస్తున్నామని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , ఎన్నికల అధికారి కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు. సంఘటన పర్వ 2024లో భాగంగా కరీంనగర్లోని సెంట్రల్, సౌత్ జోన్లలో 50, 11 డివిజన్లో బూత్ కమిటీల ఎన్నికల సమావేశం జరిగింది. సమావేశంలో ఆయా డివిజన్ల పోలింగ్ బూత్ నిర్మాణం కోసం స్థానిక నాయకుల అభిప్రాయాలతో నూతన పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. 144 పోలింగ్ బూత్ కు కొత్తకొండ అరుణ్ , 304 కు అల్ల విక్రం రెడ్డి 305 కు కాచం చంద్రశేఖర్ ,306 కు కోట్ర తిరుమల పటేల్, 307 కు గుర్రం శ్రీయజ్ఞ గౌడ్ 308 కు గోలి సురేష్ లు ఏకగ్రీవ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. 290 బూత్ అధ్యక్షుడిగా మంద మహేష్ , 390 బూత్ అధ్యక్షుడుగా కనకం సన్నీ, 288 బూత్ అధ్యక్షుడిగా ఏ విజయ భార్గవ్ ,289 బూత్ అధ్యక్షుడిగా జి కనకరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి సమావేశాల్లో మాజీ మేయర్ డి శంకర్, కార్పొరేటర్ కొలిపాక అంజయ్య, సెంట్రల్, సౌత్ జోన్ కన్వీనర్ లు తణుకు సాయి కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, గుంజేటి శివకుమార్, అడిచర్ల రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు దేవిశెట్టి నవీన్ కుమార్, బైరి శ్రీనివాస్ లతో పాటు స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు జంగాలపల్లి కుమార్, మైపాల్ రెడ్డి, బొడిగె సాయి చందన్, శ్యామల ,శ్రీనివాస్, రవీందర్, వెంకటేష్, శ్రీరాములు, శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని గండి చౌరస్తాలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘనటించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.. సుంకరి రమేష్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా వాణిజ్య మంత్రిగా ఆర్థిక సలహాదారుగా మన దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన నాయకులు మన్మోహన్ సింగ్ రెండుసార్లు మన దేశానికి ప్రధానమంత్రిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని సమాచార హక్కు చట్టం, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టినటువంటి మహోన్నతమైన వ్యక్తి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమిక ను ప్రోషించిన గొప్ప వ్యక్తి అని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, గూడెం సారంగపాణి, నాయకులు ముద్దమల్ల రవి, ఎండి సజ్జు, పాతకాల అనిల్, లింగారావు, రాజేశ్వరరావు, కౌన్సిలర్లు దిడ్డి రాము, రావికంటి రాజు, శ్రీపతి నరేష్, సదానందం, శ్రీకాంత్, బుర్ర కుమార్, పిడుగు భాగ్య, స్వప్న, ఎండి నయుం, పాతకాల రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

**ఇల్లందకుంట, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి :**

భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు అన్నారు..ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ,రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా ,ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ,ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పని చేసిన మన్మోహన్ సింగ్ మృతి చెందడం దేశానికి తీరని లోటు అన్నారు.. 1991 ,2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం ,పనితీరుతో గట్టెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారన్నారు విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయా అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రోడ్ల పై నూతన సంవత్సర వేడుకలు నిషేధం

**అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ**





**జమ్మికుంట, డిసెంబర్27,ప్రజాజ్యోతి:**

నూతన సంవత్సర వేడుకలు రోడ్లపై నిర్వహించడం నిషేధమని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా జమ్మికుంట పట్టణంలో ఎలాంటి అవంచనీయసంఘటనలుజరగకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, పాన్ షాపులలో గంజాయి, డ్రగ్స్ కోసం తనిఖీ లనిర్వహించారు. పట్టణ ప్రజలు ఇంట్లోనేనూతనసంవత్సరవేడుకలుచేసుకోవాలని .చించారు.గంజాయి,డ్రగ్స్, ఎలాంటిమత్తుపదార్థాలు వినియోగించినా ,సరఫరచేసిన,ప్రజలకుఎవరైనా ఇబ్బంధి కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరిమిదనైనఅనుమానంకలిగినావెంటనే పోలీసుల దృష్టి కి తీసుకెలాల్లని ఏసీపీ శ్రీనివాస్ జీ సూచించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి, వీణవంక ఎస్ ఐ తోట తిరుపతి, ప్రొబేషనరీ ఎస్ఐ భార్గవ్ ,ఇల్లందకుంట ఎస్ ఐ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొవ్వొత్తులతో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళి

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్**

**జమ్మికుంట,డిసెంబర్27,ప్రజాజ్యోతి:**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కి సంతాపంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. గొప్ప ఆర్థిక సంస్కర్తగా దేశం పెనుమార్పులు చేశారని, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, లోక్ పాల్ బిల్లు, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక చట్టాలను అమలు చేసిన ఘనత మాజీ ప్రధాని అన్నారు..మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు దేశానికి తీరని లోటని అన్నారు.మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా, మాజీ ప్రధాన మంత్రిగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదనీ తెలిపారు.2004 నుంచి 2014 వరకు ప్రధానిగా అనేక గొప్ప చట్టాలను తీసుకొచ్చి పెనుమార్పులు చేశారని,క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతం జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్ దని అన్నారు.దేశం ఆర్థికంగా అత్యంత క్లిష్ట పరిస్థితల్లో ఉన్నప్పుడు తన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పుదరి రేణుక – శివకుమార్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శులు అజయ్, రవి, లింగరావు, ప్రశాంత్, సంపత్, అశోక్, అరవింద్, రాజేందర్, రాజు, సూర్య, రాజ్ కుమార్, జావిద్, ఆశ్రఫ్, సల్మాన్, సురేష్, వేణు, హరీష్, నాగ విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపం జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి**

మాజీ ప్రధానమంత్రి ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో జరిగిన సంతాప సభలో మాట్లాడుతూ దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉన్నసమయంలో అప్పటి ప్రధాని పీవీనరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా చేసిన సేవలు తీసుకొచ్చినఆర్థిక సంస్కరణలు ఆర్థిక పటిష్ట భారత్ గా రూపాంతరం చెందడానికి కారకులయ్యారని ఆ తర్వాత ప్రధానమంత్రిగా 10ఏళ్లపాటు దేశానికి ఎనలేని సేవ చేశారని అన్నారు శ్రీ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇంతటి మేధావి మృతి భారతదేశ నికి తీరని లోటని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కౌంతమ్ రాజాం, నయీమ్, మ్యాకల నర్సయ్య, అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, వసీం, వసీద్, జిందమ్ లక్ష్మీనారాయణ, ఏ ఆర్ అక్బర్, మున్ను, షేక్ మొహ్మద్, తెద్దు విజయ్, ఎడ్ల రమేష్, బోయిని నాగరాజ్, సోగ్రాబిజ్ ఎలిశెట్టి భూమరెడ్డి, బన్న రాజేష్, జాగిలం భాస్కర్, దండవేని వెంకటేష్, కోట గంగాధర్, ముజబిత్, అయూబ్, యూట్యూబ్ రాజు , రియాజ్ , నేము రి భూమయ్య, చిట్యాల లక్ష్మీనారాయణ, రిజ్వాన్, సోహైల్ , లింబాద్రి, తదితరులు ఉన్నారు

# పద్మశాలి భవన నిర్మాణనికి మంజూరు ఐనా 4లక్షల ప్రొసీడింగ్ పత్రం అందజేత

**–గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను వివరించండి**

**– బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి**

**మల్లాపూర్ డిసెంబర్ 27,ప్రజాజ్యోతి:**

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సం క్షేమ పథకాలను ఇంటింటా వివరించాలని మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్టాపూర్ గ్రా మంలో పద్మశాలి భవన నిర్మాణం కోసం ఎంపీ లాండ్స్ నిధులనుండి 4 లక్షల మంజూరు కాగా దానికి సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడారు రాబోయే పంచాయితీ స్థానిక ఎలక్షన్లను గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలన్నారు.పద్మశాలి సంఘం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన నిజామాబా ద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జగిత్యాల జిల్లా బిజె పి నాయకులు యాదగిరి బాబు, కోరుట్ల నియోజకవర్గం అ సెంబ్లీ కన్వినర్ చెట్ల పల్లి సుఖేందర్, జగిత్యాల జిల్లా బీజేవైఎం ఉప అధ్యక్షుడు బైనా ప్రశాంత్, జగిత్యాల జిల్లా మహిళా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, చిట్టాపూర్ శక్తి కేంద్ర ఇన్చార్జ్ దండగుల అంజిరాజు, బూత్ అధ్యక్షుడు ఇట్టడి శేఖర్, నవీన్, జీవన్, పద్మశాలి సంఘం సభ్యులు చిట్టాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు అరిసెల్ల శ్రీనివాస్, క్యాషర్ జెల్ల జనార్ధన్, సంఘసభ్యులు అందె సత్యనారాయణ, లగిశెట్టి ప్రభాకర్, అరిసెల్ల మనోహర్, దువ్వ నరేష్, కొండ గణేష్, దువ్వ నవీన్, జోగ ఆనంద్, గుమ్మడి మల్లేష్, గుమ్మడి నాగరాజు, కస్తూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**కోరుట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణం శ్రీనివాస రోడ్డులోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా మండలోజు పవన్, ఉపాధ్యక్షులుగా కత్తిరాజ్ శంకర్, వి.మారుతి, ప్రధాన కార్యదర్శిగా వనతడుపుల సంజీవ్, కోశాధికారిగా జి.శ్రీధర్, సహాయ కార్యదర్శిగా బి.సత్యం, సాంస్కృతిక కార్యదర్శిగా వి.సాగర్, ముఖ్య సలహాదారులుగా గుండోజి శ్రీనివాస్, వనతడపుల ఈశ్వర్, గుండోజి సత్యప్రసాద్, మంతెన చంద్రప్రకాష్, పవన్, వి,రమేష్, తదితర కార్యవర్గ సభ్యులు, ప్రమాణ స్వీకారం చేశారు.

# అయ్యప్ప జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**కోరుట్ల,డిసెంబర్ 27 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్టపై నిర్వహించే అయ్యప్ప జాతర మహోత్సవంలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా బీఅర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు హాజరయ్యారు. ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, అర్చకులు పాలెపు రాము శర్మ పూలమాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



**ధర్మపురి (డిసెంబర్ 27)ప్రజా జ్యోతి:**

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ అని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటి వివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు కూడా సోనియా గాంధీ, అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ,కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు చిరస్మరణీయం

### –మన్మోహన్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన
### –జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

*జగిత్యాల టౌన్, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి*



దేశ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ మృతి పట్ల జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మాజీ ప్రధామంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్స్ పూలమాలవేసినివాళులర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రిగా, ఆధునిక మరియు ప్రగతి శీల భారత్‌కు పునాది వేసిన మైలు రాయి లాంటి ఎల్‌పీజీ ( లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) సంస్కరణలను ఆయన ప్రవేశపెట్టారు. పీవీ, మన్మోహన్ ద్వయం దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడింది. స్థిరత్వాన్ని పునరుద్ధరించారు. వారు పవేశప ెట్టిన ఆర్థిక సంస్కరణలే ప్రపంచంలో మన దేశం తలెత్తుకుని నిలబడేలా చేశాయి. యూపీఏ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ మన్మోహన్ సింగ్.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ), సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ), విద్యా హక్కు వంటి మైలురాయి కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. ఇది మిలియన్ల మంది జీవితాలను తాకిందన్నారు. ఆయన మేధస్సు, చిత్తశుద్ధి, ప్రజా సేవ పట్ల అంకితభావం దేశాభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేసిన నాయకుడిగా ఆయనను నిలబెట్టాయి. మన్మోహన్ సింగ్ పనితనం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని మున్సిపల్ చైర్పర్సన్ అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం,రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాడ్లు కౌన్సిలర్లు బాలే లత శంకర్,శ్రీలత రామ్మోహన్ రావు ,దాసరిలావణ్యప్రవీణ్,కూతురు పద్మ శేఖర్,బద్దంలతజగన్,పద్మావతి పవన్, క్యాదాసు నవీన్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, రామకృష్ణరెడ్డి, రంగు మహేష్, చిట్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులు



*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 27, ప్రజాజ్యోతి:*

మాజీ మంత్రివర్యులు గోడిసేలా శ్యామల రాజేశం గౌడ్ కుటుంబం సమేతంగా శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో శ్రీ గోడిసెల శ్యామల రాజేశం గౌడ్ వారి కూతురు & అల్లుడు హరిత క్రాంతి గౌడ్ మరియు మనుమడు & మనుమరాలు సమైరా ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయ అర్చకులు వారందరికీ ఆశీర్వచనలు అందించారు.

## మాజీ ప్రధానికి ఘన నివాళి అర్పించిన మాజీ మంత్రివర్యులు

*జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 27 ప్రజాజ్యోతి:*



మాజీ ప్రధాని "మన్మోహన్ సింగ్" మృతి చెందగా ఈ విషయం తెలిసిన మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" వారికి సంతాపం తెలపడంతో పాటు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. అనంతరం మాజీ మంత్రివర్యులు "జి.రాజేశం గౌడ్" గారు మాజీ ప్రధాని "మన్మోహన్ సింగ్" గారి హయాంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని "పీ.వీ.నరసింహా రావు" క్యాబినెట్లో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసి దేశాన్ని ఆర్థిక వ్యవస్థలో ముందు నడిపారని మాజీ మంత్రివర్యులు "జి రాజేశం గౌడ్" గుర్తు చేయడం జరిగింది.

## క్యాలెండర్లను ఆవిష్కరించిన మండల ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే

*ధర్మపురి, డిసెంబర్ 27, ప్రజా జ్యోతి :*

ధర్మపురి కౌన్సిలర్ జక్కు పద్మ రవి లు 2025 నూతన సంవత్సరాది క్యాలెండర్లను మండల నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించినారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

*ధర్మపురి (డిసెంబర్ 27)ప్రజా జ్యోతి :*



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశిక్రిష్ణఅన్నారు.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు.నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడం లాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.తాత కాకా వెంకటస్వామి తో ఉన్న అత్యంత సన్నిహితమైన సంబంధాన్ని గుర్తుకు చేసుకున్నారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈసందర్భంగా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి సంతాపం

*కోరుట్ల డిసెంబర్ 27 ప్రజాజ్యోతి ప్రతినిధి*



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పనిచేయడం లాంటిది మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని, కేంద్ర ఆర్థిక మంత్రిగా, భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి ఎన్నో సేవలు అందించారని పేర్కొన్నారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావనీ, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంత పేద ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయనీ, ప్రపంచీకరణతో భారత్ ను తిరుగులేని శక్తిగా మార్చిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కిందని కొనియాడారు. మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని, ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.